ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 27.01.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం - తయారీ, సేవా రంగాన్ని ప్రోత్సహిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరుగుతోంది.

3. రక్షణ రంగంలో సహకారాన్ని పెంపొందించడానికి భారత్, ఈయు భాగస్వామ్యం ఇరుపక్షాలను ఏకతాటిపైకి తీసుకువస్తుందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

4. జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్‌లలో ఈరోజు హిమపాతం, భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిస్తూ భారత వాతావరణ శాఖ - నారింజ రంగు హెచ్చరిక జారీ చేసింది.

**REV. PM ENERGY WEEK**

భారత-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం - భారత్-యుకె వాణిజ్య ఒప్పందానికి అనుబంధంగా ఉందని , ఇది తయారీ , సేవా రంగాన్ని ప్రోత్సహిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు ఇండియా ఎనర్జీ వీక్‌ను వర్చువల్‌గా ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధానమంత్రి... డిమాండ్ నిరంతరం పెరుగుతున్నందున భారతదేశం - ఇంధన

రంగానికి అవకాశాల భూమి అని అన్నారు. భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ప్రపంచంలోని రెండు పెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య సమన్వయం , ప్రపంచ వాణిజ్యం, సరఫరాలో మూడింట ఒక వంతుకు దోహదం చేస్తుందని ఆయన అన్నారు. ఇండియా ఎనర్జీ వీక్‌లో , ఇది దేశ ఇంధన రంగాన్ని అన్వేషించడానికి , ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులను ఆకర్షించడానికి ఒక వేదికని ప్రధానమంత్రి అన్నారు.

బైట్ ... ప్రధానమంత్రి, నరేంద్రమోదీ

**NSD**

**PM EU TALKS - EARLY**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ న్యూఢిల్లీలో యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌తో చర్చలు జరుపుతున్నారు. ప్రతినిధి స్థాయి చర్చల తర్వాత అనేక ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. భారత్, యూరోపియన్ యూనియన్ 2004 నుండి వ్యూహాత్మక భాగస్వాములు గా ఉన్నాయి. 15వ ఇండియా-EU శిఖరాగ్ర సమావేశం జూలై 15, 2020న వర్చువల్‌గా జరిగింది. ఇండియా-EU శిఖరాగ్ర సమావేశానికి ప్రధానమంత్రి , యూరోపియన్ యూనియన్ , యూరోపియన్ కమిషన్ అధ్యక్షులు అధ్యక్షత వహిస్తారు. భారత్ , EU ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు విస్తృత శ్రేణిలో విస్తరించాయి . ముఖ్యంగా గత సంవత్సరం ఫిబ్రవరిలో EU కాలేజ్ ఆఫ్ కమిషనర్స్ భారతదేశానికి చారిత్రాత్మక పర్యటన తర్వాత నిన్న జరిగిన 77వ గణతంత్ర దినోత్సవం, 16వ ఇండియా- EU శిఖరాగ్ర సమావేశంలో ముఖ్య అతిథులుగా EU నాయకులు పాల్గొనడం భారత్-EU వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుతాయి. పరస్పర ఆసక్తి ఉన్న ప్రాధాన్యతా రంగాలలో సహకారాన్ని ముందుకు తీసుకువెళతాయి.

**NSD**

**ALL PARTY MEETING**

బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో , కీలక జాతీయ అంశాలు , శాసనసభ కార్యకలాపాలపై చర్చించేందుకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈరోజు ఉదయం 11

గంటలకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ ఏడాది బడ్జెట్ సమావేశాలు రేపు ప్రారంభమై ఏప్రిల్ 2వ తేది వరకు కొనసాగుతాయి. ఈ సమావేశంలో మొత్తం 30 సిట్టింగ్‌లు జరుగుతాయి. మొదటి దశ రేపటి నుండి ఫిబ్రవరి 13 వరకు జరగనుండగా, మార్చి 9 నుండి ఏప్రిల్ 2 వరకు రెండవ దశ సమావేశాలు నిర్వహిస్తారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించడంతో సమావేశాలు అధికారికంగా ప్రారంభమవుతాయి

మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, అర్జున్ రామ్ మేఘ్వాల్, డాక్టర్ ఎల్ మురుగన్, కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేష్, డీఎంకే నాయకుడు తిరుచి శివ, తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు సాగరిక ఘోష్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్‌గోపాల్ యాదవ్ , తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

**NSD**

**NITIN NABIN-WEST BENGAL**

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కొత్తగా నియమితులైన నితిన్ నవీన్ , బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ఈరోజు నుండి రెండు రోజుల పాటు పశ్చిమ బెంగాల్‌లో పర్యటి స్తారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని బలోపేతం చేయడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యం. రేపు దుర్గాపూర్‌లో ఆయన అధ్యక్షతన జరిగే రాష్ట్ర కోర్ కమిటీ సమావేశంలో పార్టీ వ్యూహాలు, రాజకీయ ప్రణాళిక, భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తారు. పూర్బా బర్ధమాన్ లో జరిగే బర్ధమాన్ విభాగ్ కార్యకర్తల సమ్మేళనంలో పాల్గొని పార్టీ శ్రేణులతో మాట్లాడతారు. మధ్యాహ్నం రాణిగంజ్‌లో జరిగే ఆసన్సోల్ జిల్లా కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. జిల్లా స్థాయిలో పార్టీ ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారు.

**NSD**

**RAJNATH- EU**

యూరోపియన్ యూనియన్‌తో మన దేశానికి పెరుగుతున్న భాగస్వామ్యాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. రక్షణ మంత్రి ఈరోజు న్యూఢిల్లీలో యూరోపియన్

యూనియన్ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా సంక్లిష్టమైన వాతావరణంలో రక్షణ సహకారాన్ని పెంపొందించడానికి ఈ భాగస్వామ్యం ఇరుపక్షాలను ఏకతాటిపైకి తీసుకువస్తుందని ఆయన అన్నారు. ప్రపంచ శాంతి , భద్రతకు దేశం నిబద్ధతను కూడా రక్షణ మంత్రి నొక్కి చెప్పారు.

(ఎస్/బి-రాజ్‌నాథ్ సింగ్)

యూరోపియన్ కమిషన్ ఉపాధ్యక్షురాలు కాయా కల్లాస్ , భద్రత, రక్షణ భాగస్వామ్యంపై సంతకం చేయడాన్ని ఒక మైలురాయిగా అభివర్ణించారు . ఇది ఇరుపక్షాల మధ్య రక్షణ సహకారాన్ని బలోపేతం చేస్తుందని అన్నారు.

**NSD**

**BHARAT PARV**

న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద ఆరు రోజుల పాటు జరిగే జాతీయ సాంస్కృతిక , పర్యాటక ఉత్సవం భారత్ పర్వ్ 2026 ను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా , కేంద్ర సాంస్కృతిక , పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ... ఈ ఉత్సవం భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని బలోపేతం చేసే వేదిక అన్నారు. న్యాయం , స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వాన్ని సంప్రదాయాల ద్వారా ప్రజలకు చేరువ చేయడానికి ఇది ఒక వారధిలా పనిచేస్తుందని పేర్కొన్నారు. హస్తకళలు, చేనేత, వంటకాల ద్వారా జీవనోపాధిని కల్పిస్తూ 'ఆత్మనిర్భర్ భారత్' దార్శనికతకు ఇది మద్దతు ఇస్తుందని తెలిపారు.

**<u>బైట్</u> ...** ఓం బిర్లా

కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ... ఈ పండుగ ద్వారా సందర్శకులు దేశంలోని సంప్రదాయాలు , జానపద కళలు , చేతివృత్తులు, పర్యాటక ప్రాంతాల గురించి అవగాహన పొందుతారని , తద్వారా దేశ వారసత్వంతో ప్రజల అనుబంధం బలపడుతుందని పేర్కొన్నారు.

34 రాష్ట్రాల పర్యాటక పెవిలియన్లు , 24 కేంద్ర మంత్రిత్వ శాఖల స్టాల్స్ , దేశంలోని ప్రముఖ విద్యా, వివిధ సంస్థలు ఈ ఉత్సవంలో భాగస్వాములు అవుతున్నాయి.

**NSD**

**KOLKATA-FIRE**

పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లా, నజీరాబాద్ లోని ఒక గిడ్డంగిలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో 8 మంది మరణించారు. పలువురు గల్లంతయ్యారు. మంటలు మరింత వ్యాపించకుండా నిరోధించడానికి అగ్నిమాపక సిబ్బంది శ్రమిస్తున్నారు. ఈ దుర్ఘటన తీవ్ర రాజకీయ వివాదానికి దారితీసింది , బీజేపీ - రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. ఈ సంక్షోభ సమయంలో అగ్నిమాపక శాఖ మంత్రి గైర్హాజరుపై కేంద్ర మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వాస్తవ మృతుల సంఖ్యను దాచి పెడుతోందని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే అమాయకుల ప్రాణాలు కోల్పోయారని మంత్రి ఆరోపించారు.

**NSD**

**IMD WEATHER**

జమ్మూ కాశ్మీర్ , హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్, రాజస్థాన్‌లలో ఈరోజు భారీ వర్షాలు , హిమపాతం కురుస్తుందని హెచ్చరిస్తూ భారత వాతావరణ శాఖ నారింజ రంగు హెచ్చరిక జారీ చేసింది. రాబోయే రెండు రోజులు ఢిల్లీ , పంజాబ్, హర్యానా, చండీగఢ్‌లలో చలిగాలులు వీస్తాయని, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడ, మధ్యప్రదేశ్ లలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మన్నార్ గల్ఫ్, కొమోరిన్ ప్రాంతం, దక్షిణ తమిళనాడు, శ్రీలంక తీరాల వెంబడి ఈరోజు వర్షాలు కురుస్తాయని IMD అంచనా వేసింది.

**NSD**

**BS** **DP-I** **27.01.2026**

**REV. PM ENERGY WEEK**

Prime Minister Narendra Modi said that India-European Union Free Trade Agreement compliments India-UK trade deal and it will boost manufacturing and service sector. Addressing the India Energy Week virtually today, the Prime Minister said, India is land of opportunities for energy sector as demand is continuously increasing. **He said, India-EU Free Trade Agreement is coordination between the world's two large economies, contributing one third of global trade and supply chain.**

**On the India Energy week, the Prime Minister said, it is a platform to explore the country's energy sector and attract potential investors from across the globe. He said, India Energy Week has rapidly emerged as a global platform for dialogue and action in the energy sector. He said, country is among top five exporters of petroleum products globally with more than 150 exporters.**

**(S/B- PM)**

**<><><>VISHNU/DRISHTI/1112 HRS**

**BS DP-I 27.01.2026**

**PM EU TALKS - EARLY**

Prime Minister Narendra Modi is holding talks with President of European Council Antonio Costa and President of European Commission Ursula von der Leyen in New Delhi. Several agreements are expected to be signed following the delegation level talks.

India and European Union are strategic partners since 2004. The 15th India-EU Summit was held virtually on 15th of July 2020. India-EU Summit is chaired by Prime Minister and Presidents of the European Union and European Commission. Bilateral ties between India and EU have expanded and deepened across a wide range of areas, particularly following the historic visit of EU College of Commissioners to India in February last year. Participation of the EU leaders as Chief Guests at the 77th Republic Day yesterday and the 16th India-EU Summit will further deepen the India-EU

Strategic Partnership and advance collaboration in priority areas of mutual interest.

**<><>SUPARNA/PH/VISHNU/1151 HRS**

**BS** **DP-I** **27.01.2026**

**RAJNATH- EU**

Defence Minister Rajnath Singh today reaffirmed country's growing partnership with the European Union. The Defence Minister today held a meeting with a delegation of the European Union in New Delhi. He said, the partnership brings both the sides together in globally complex environment to develop defence cooperation. The Defence Minister also emphasized on country's commitment to global peace and security.

(**S/B- RAJNATH SINGH)**

European Commission's Vice-President Kaja Kallas termed the signing of the security and defence partnership as a milestone saying that it will strengthen the defence cooperation between the two sides.

**(S/B-KAJA KALLAS)**

**<><><> VISHNU/ROHAN/1047 HRS**

**SJ** **MP-I** **27.01.2026**

**ALL PARTY MEETING**

Union parliamentary affairs minister Kiran Rijiju has called an all-party meeting at 11 am today to discuss key national issues and legislative business ahead of the Budget Session.The meeting will be held in the main committee room and is aimed at streamlining legislative business and managing key national issues expected to come up during the session which begins on January 28 and runs until April 2. The first phase is scheduled from January 28 to February 13, while the second phase will run from March 9 to April 2.The Budget Session will feature 30 sittings, with the Union Budget 2026-27 being presented on February 1. President Droupadi Murmu will formally open the session, addressing members of both the Lok Sabha and Rajya Sabha.

**ANI/0032HRS**

**BS** **DP-I** **27.01.2026**

**ALL PARTY MEETING- EARLY**

All party meeting ahead of the Budget Session of Parliament is underway at the Parliament House complex in New Delhi. Union Defence Minister Rajnath Singh is chairing the meeting. Leader of the House in Rajya Sabha JP Nadda, Union Parliamentary Affairs Minister Kiren Rijiju, Ministers of State for Parliamentary Affairs Arjun Ram Meghwal and Dr L Murugan are present at the occasion. Congress leader Jairam Ramesh, DMK Leader Tiruchi Shiva, Trinmool Congess leader Sagarika Ghose, Samajwadi Party MP Ramgopal Yadav are attending the meeting among others. The budget Session of Parliament will begin from tomorrow and it will continue till the 2nd of April of this year.

**<><>AKSHIT/PH/VISHNU/1202 HRS**

**SJ MP-I 27.01.2026**

**NITIN NABIN-WEST BENGAL**

BJP's newly-appointed National President Nitin Nabin will be on his first official visit to West Bengal for two days from today. During the visit he will participate in a series of key organisational meetings aimed at strengthening the party's grassroots framework ahead of the state assembly elections. Mr. Nabin will chair a State Core Team Meeting in Durgapur tomorrow, focusing on organizational strategy, political roadmap, and upcoming programmes.

Tomorrow, he will attend the Bardhaman Bibhag Karyakarta Sammelan at Chitralaya Mela Maidan, Purba Bardhaman, where he will interact with party workers. Later in the afternoon, he will participate in the Asansol District Karyakarta meeting in Raniganj, where he will address the organisational issues and guiding the party workers at the district level.

**ANI/0411/HRS**

**BS::CR DP-I 27.01.2026**

**KOLKATA-FIRE**

The death toll in the devastating fire at a warehouse in Nazirabad, South 24 Parganas district in West Bengal, has risen to eight. Several people still reported missing. Firemen are still battling with persistent pocket fires to prevent further escalation. The tragedy has sparked a fierce political row, with the BJP launching a scathing attack on the state government. Union Minister of State and former BJP state president Dr Sukanta Majumdar

criticized the Fire Minister's absence during the crisis and alleged that the state administration is suppressing the actual death toll. He accused the government for the negligence and the loss of innocent lives.

**<><><>KALYAN LAHA/ KOLKATA/ MAIL/ 1117 HRS**

**SJ MP-I 27.01.2026**

**IMD WEATHER**

India Meteorological Department-IMD has issued orange colour warning for heavy rainfall, snowfall and thunderstorm in Jammu and Kashmir, Himachal Pradesh, Uttarakhand and Rajasthan today. The weather agency has forecast cold wave conditions over Delhi, Punjab, Haryana and Chandigarh for the next two days. Meanwhile, conditions of thunderstorm accompanied by lightning and gusty winds are likely to prevail over Uttar Pradesh, Rajasthan, Madhya Maharashtra, Marathwada and Madhya Pradesh for the day. IMD has predicted squally weather likely to prevail over Gulf of Mannar, Comorin area, along and off south Tamil Nadu and Sri Lanka coasts today.

**<><>DRISHTI/0648 HRS**